
# నీలిమేఘాల సౌందర్యరాశి

## మర్లుమహంతి మోహన రావు

'గోదావరి ఎక్స్‌ప్రెస్' నిశ్శబ్ద నిశిరాత్రిలో లయబద్ధంగా నడుస్తోంది. కంపార్ట్‌మెంటులో రోహిణి మనసు మాత్రం నిశ్శబ్దంగా లేదు. ఎవరి బెర్తులో వారు పడుకున్నారు. ఆమె మనసు పట్టాలు తప్పి పరిగెడుతోంది. కట్టుకున్నదాన్ని నేనుండగా మళ్లీ పెళ్లా?'' కోపంగా మనసులో గొణుక్కుంది.



తన ఫ్రెండు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ స్రవంతి కొరియర్‌లో పంపించిన లెటరు బెడ్‌లైటు వెల్తుర్లో మరోసారి చదువుకోసాగింది. 'నిన్న మీ వారు మా యింటికొచ్చి వెడ్డింగ్ కార్డు ఇచ్చారు. అతను చేయని తప్పుని అనుమానంతో అవమానపరిచి దూరంగా వుంచడం సబబు కాదు. పుట్టింటికి వెళ్లిపోవడం నీ సమస్యకు పరిష్కారం కాదు. మూడేళ్ల వివాహ జీవితాన్ని చేతులారా పాడుచేసుకోకు. నీలో ఎటువంటి పశ్చాత్తాపం కలిగినా నీవు ఈ పెళ్లి నిలిపివేయగలవు. నౌ ది మౌజ్ ఈజ్ ఇన్ యువర్ హ్యాండ్.'

'వీల్లేదు ఈ పెళ్లి జరగడాన్కి వీల్లేదు' ఈ పెళ్లి జరగడాన్కి వీల్లేదు' బిగ్గరగా అరిచింది. అమె అరుపులు ట్రైను కూతలో కల్సిపోయాయి. తేరుకుని చుట్టూ చూసింది. సైడు ట్రాక్‌లో మరో ట్రైన్ పరిగెడుతున్న శబ్దం. ఆమె గుండె శబ్దాన్ని మరింత రెట్టించింది. ఓపిక తెచ్చుకొని లేచి హ్యాంగరుకున్న వాటర్‌బాటిల్ తీసుకొని నీళ్లు గడగడ తాగేసింది. అనాలోచితంగా రోహిణి కళ్లలో నీళ్లు నిండుకున్నాయి. శేఖర్ రోహిణిల వైవాహిక జీవితంలో మూడేళ్లు గడిచాయి. తొలిరాత్రి మొదలు గడిపిన ప్రతి రాత్రి ఆమెను వరూధుని వారసురాలుగా చమత్కరించేవాడు. 'పూర్వజన్మలో నేను శివుని మల్లెపూలతో పూజించి వుంటాను. అందుకే నాకు ఇంత అందమైన భార్య లభించింది.' అని పొంగిపోయేవాడు శేఖర్. అలాగే రోహిణి భర్తను అనుకరించేది. కాని నెల రోజుల క్రితం జరిగిన సంఘటన బుల్లితెర సీరియల్లా తన మనో పిక్చర్ ట్యూబుపై కదలాడింది.

ఆషాఢమాసం మేఘాలు ఆ రాత్రి ఆకాశాన్ని పూర్తిగా కమ్మేశాయి. ఎక్కడో దూరంగా వర్షం పడుతున్నట్లు మట్టివాసనతో గాలివీస్తోంది. శేఖర్ బెడ్‌పై పడుకొని టేబుల్ ల్యాంపు లైటింగ్‌లో వీక్లీ పేజీలు తిరగేస్తున్నాడు. పక్కనే వున్న శ్రీమతి రోహిణి ఏదో అడగాలని ప్రయత్నిస్తోంది. దూరంగా పిడుగుపడ్డ ధ్వని ప్రశాంత వాతావరణాన్ని దూరం చేసి ఆమెను ఆయన గుండెకు దగ్గరగా చేర్చింది.

'ఏమండీ! నేను గత ఏడాది బెంగుళూరులో ట్రైనింగ్‌లో వున్నప్పుడు మీకు నాతో చెప్పకూడని అనుభవాలు ఏమైనా చోటుచేసుకున్నాయా' అతని విశాలమైన ఛాతిపై తలాన్చి అడిగింది రోహిణి. అనుకోని ఆమె ప్రశ్నకు గతుక్కు

మని, అంతలోనే సర్దుకొని 'లేదు.... ఏం ... ఎందుకని? ఇంత అందమైన భార్యతో చెప్పలేని అనుభూతిని పొందుతున్న నాకు ఇంకా ఎక్స్‌ట్రాకర్కులర్ ఏక్టివిటీస్ ఎందుకోయ్? ఇదే నేను చెప్పలేని అనుభూతి ' సిగరెట్ పఫ్ లాగిస్తూ అన్నాడు.

'నన్ను ఎక్స్క్యూజ్ చేస్తానంటే ఓ సీక్రెట్ చెబుతాను' అంది శ్రీమతి.

'చెప్పు' అన్నట్లు అతను కనుసైగ చేశాడు శ్రీమతి కళ్లల్లోకి చూస్తూ.

'నినింట్లో ఒక స్పెషల్ సిడి చూశాను'.

'మన పెళ్లినాటి సిడియా! ఎందుకో అమ్మాయిగారికి 'అమ్మ' అయ్యాక తొలినాటి తలపులు గుర్తుకొస్తున్నాయి' అని ఆమె సున్నితమైన పాలకెరటం లాంటి కటి మధ్యభాగాన్ని సుతిమెత్తగా నొక్కాడు'.

'అది కాదులెండి సిడి ర్యాక్ సర్దుతుంటే టైటిల్ లేని సిడి కనిపించింది. ఏమై వుంటుందా? అని ప్లే చేసి చూశాను... కాస్త బ్లూ ఫిల్మ్ టైపులో వుంటే... ఎంతో ఇంట్రెస్టుగా చెప్పడానికి ఉపక్రమించింది. ఆయన కాలు మీద కాలేస్తూ...

'ఓ! ఆ సిడియా!! అంటూ ఆమెను మరింత దగ్గరగా తీసుకొన్నాడు.

'అందులో హీరో అచ్చు మీలాగే వున్నాడు' అతని భుజాలు గట్టిగా నొక్కి అంది ఆమె.

ఊహించని కంపేరిజన్‌కి అతని ఫేస్ 'బ్లూ'గా మారింది.

'ఒక పెద్ద బాత్ బేసిన్‌లో అందమైన అమ్మాయి స్నానం చేస్తుంటుంది. అది ఫ్రెంచ్ బాత్! ఓహ్! ఆమె శరీర సౌందర్యం సౌందర్య సౌధాగారంలా, పుష్టిగా, కోటి చందమామలు కాంతులీనినట్లుగా వుంది. ఆమె తన పొడుగాటి జుట్టును షాంపుతో బ్రష్ చేస్తుంటే, ఆ ఫోమ్ బేసినంతా నిండిపోయింది. ఏం జరుగుతోందోనని ఆతృతతో చూశాను. ఆ తెల్లటి ఫోమ్ కింద నుండి జట్టి ధరించిన ఓ జంటిల్‌మాన్ పైకి లేచి ఆమెను పైకెత్తి పక్కనే వున్న రోటెక్స్ బెడ్ మీద పడేశాడు.' రోహిణి చెప్పడం ఆపి నిట్టూర్చింది.

'ఆ తర్వాత!' రెండో సిగరెట్ వెలిగిస్తూ అడిగాడు.

'అరటిబోదెల్లాంటి ఆమె ఊరువులను చూపిస్తూ ఊరిస్తూ అతనికి ప్యాంటీ వెయ్యమని కళ్లతో సైగ చేస్తుంది.' మళ్లీ చెప్పడం ఆపింది రోహిణి. అతని రియాక్షన్ కోసం ఎదురుచూస్తూ...

'వెరీ ఇంట్రెస్టింగ్ యార్.... నెక్స్టట్...' అన్నాడతను.

'ఆ నెక్స్టట్ మీరే చెప్పండి' అంది రోహిణి

'బాగుంది చూసింది నువ్వూ...చెప్పవలసింది నేనాట? నో...నో...మనకన్నీ ప్రాక్టికల్సే' ఆమె అందమైన కురుల్లోకి వేళ్లు పోనిచ్చి సిగరెట్ పొగని వదిలాడు.

'అవునండీ మీకన్నీ ప్రాక్టికల్సే... ఆ ఫిల్మ్‌లో ఏక్ట్ చేసింది కూడా మీరే అవునా?' అతన్ని విడిపించుకొని దూరంగా జరిగింది.

'రోహిణి... ఏంటి! ఏం మాట్లాడుతున్నావ్. ఆ ఫిల్మ్‌లో ఏక్ట్ చేసింది నేనా? నీకేమైనా మతిపోయిందా?'

'అవునండీ మతి పోయింది. నాకే ఆ ఫిల్మ్ చూశాక. అందులో నటించింది అక్షరాలా మీరే. చెప్పండి. మీకిలాంటి అలవాట్లున్నాయని అనుకోలేదు. పెళ్లయి మూడేళ్లైనా మీరు నన్నెంతో ప్రేమగా చూస్తున్న మాట వాస్తవమే.

'పురుషుడు జూదగాడు, తాగుబోతు అయితే భార్య సహించవచ్చు. కాని వ్యభిచారైతే సహించదండీ.'

'డియర్ రోహిణి నే చెప్పేది విను. అసలేం జరిగిందో నాకు తెలీదు'

'హూఁ... క్లోస్ ది బుల్ షీట్! మీరింత నీచమైన నీతిమాలిన పనికి ఒడిగడతారని కల్లో కూడా ఊహించలేదండి' ఆమె చీత్కరించుకొని ఫ్రిజ్ డోర్ తెరిచి కోల్డ్‌వాటర్ బాటిల్ పైకెత్తి ఒక్కదుటున గుక్క తిప్పకుండా త్రాగేసింది.

శేఖర్ ఏష్ ట్రేలో సిగరెట్ నొక్కి 'అమ్మాయిగారి కోపం కోల్డ్ వాటర్‌తో తగ్గిందనుంటాను' ఆమె భుజంపై చేయి వేసి 'చూడు రోహిణి, భీముడు హిడింబితో గడిపినంత మాత్రాన ద్రౌపది భీమునితో సంసారం చెయ్యడం మానేసిందా?' అన్నాడు.

'మధ్యలో మహాభారతం కథలు చెప్పకండి. భారతం నుండి పురుషులు నేర్చుకోవలసింది చాలా వుంది' కోపంతో అతని చేతిని విసిరికొట్టి బెడ్ మీదున్న పిల్లోని కిందకు విసిరేసింది.

'మరీ అంత యాంగ్రీ ఉమెనయితే ఎలా? నువ్వు చూసిన సిడిలో నటించింది నేను కాదు'

'ఆచ్ఛాదన లేని ఆమె వక్షాలని ఈ 'బ్రా' సరిపోతుందని మీరు బతిమాలుడుతున్నారు ఆమె కవ్వింపుగా వాటిని విసిరికొడుతుంది. అదంతా మీ...డూపా? వెక్కిరింతగా అడిగింది'

'పూర్తిగా నన్ను చెప్పనీయ్'

'చెప్పండి... చెప్పండి... ఇంకెన్ని చిత్రాల్లో నటించారు పెళ్లికాకముందు. ఇంకెంత మందితో ఇలా చేశారు. అన్నీ చెప్పండి. నీ మొగుడు అందగాడు, హీరోలా వున్నాడు. కండలు తిరిగిన పోరగాడు అని నా ఫ్రెండ్సంతా మిమ్మల్ని పెళ్లి పీటల మీద చూపి అన్నప్పుడు నాలో నేను మురిసిపోయానండి. కానీ మీరిలా నీలి చిత్రాల హీరో అని తెలుసుంటే మిమ్మల్ని పెళ్లాడేదాన్ని కాదు. నాకనుమానం మన ఫస్ట్ నైట్ కూడా వీడియో తీసి విదేశాలకు అమ్మేసుంటారు?' ఆమె ఆవేశం అణుచుకోకుండా పైకి అనేసింది.

'డోంట్ బి సిల్లీ... అసలెలా జరిగిందో నాకే తెలీదు. నాకు తెలిసిన ఫ్రెండు మార్కెటింగ్ మేనేజర్. ముంబాయి నుంచి వచ్చాడు. అతను మార్కెట్ చేస్తున్న కంపెనీ లేడీస్ ఇన్నర్ గార్మెంట్స్, జంట్స్ బనియన్ అండ్ జెట్టీస్‌కి ఏడ్ కావాలన్నాడు. అందుకు నా ఫిజిక్, బాడి లాంగ్వేజ్ బాగుందని వాళ్ల బాస్‌కి పరిచయం చేశాడు. ఆ కంపెనీ జట్టి వేసుకొని వాష్ బేసిన్‌లో స్నానం చెయ్యమన్నాడు. అలాగే లేడీస్ ఇన్నర్ గార్మెంట్స్ చేతికిచ్చి కొన్ని స్టిల్స్ తీశాడు. పారితోషికంగా పదివేలు చెక్ కూడా ఇచ్చాడు. అవన్నీ తీసుకొని అతను ముంబాయి వెళ్లిపోయాడు. తరువాత ఆ సంఘటన గురించి నేను పూర్తిగా మరిచిపోయాను. ఆర్నెల్ల తరువాత కొరియర్‌లో ఈ సిడి వచ్చింది. ఆశ్చర్యం! నేను నటించినట్లే వుంది. బహుశా కంప్యూటర్ యానిమేషన్ చేసి వుంటారు. ఈ విషయమై పోలీసులకి కంప్లైంట్ ఇద్దామనుకున్నాను. ఇది నిజం! నేనే ఏదో రోజు నీకు చెప్పాలనుకున్నాను. కాని చెప్పే టైం రాలేదు. నన్ను నమ్ము రోహిణి. నీవు తప్ప నాకీ ప్రపంచంలో ఏ స్త్రీతో సంబంధం లేదు' తప్పుని ఒప్పేసుకుంటూ చెప్పాడు అతను.

శేఖర్ శ్రీరామ చంద్రుడు కాకపోయినా పరిస్థితుల నీలి మేఘాల్లో చిక్కుకుని నీలి సిన్మాలో బుక్కయిపోయాడు. యాక్సిడెంటల్‌గా ఆ సిడి భార్య కంటపడడంతో ఆమె కంటి తడిపెట్టించిన వాడైపోయాడు.


ఎత్తు పళ్ళపై పోరాటం

ఇప్పటికి ఎంతో మంది జీవితాలని ప్రభావితం చేస్తున్న సమస్య ఎత్తుపళ్ళే! సమాజంలో 45 శాతం మంది ఏదొకరకమైన పలువరుసలో వికారాలు అంటే ఎత్తుపళ్ళు, వంకరపళ్ళు, ఎగుడు దిగుడు పళ్ళు, పళ్ళ మధ్య సందులు లాంటి వాటితో ఇబ్బంది పడేవారే. వీటివల్ల అందంతో పాటు ఆత్మస్థైర్యం దెబ్బతింటుంది. పై చెప్పిన సమస్యలు అందరికీ ఒకేలా ఉండవు. అలాగే వీటికి చేసే చికిత్సలు ఎంతో వైవిధ్యంగా ఉంటాయి. సమస్యను బట్టి లోతైన అవగాహనతో స్పెషలిస్టులు నిర్ణయించాల్సిన చికిత్సలివి. ఉదా॥ ఎత్తుపళ్ళకు కేవలం క్లిప్పులు మాత్రమే చికిత్స కాదు. అలానే అందిరికీ ఒకే రకమైన క్లిప్పులూ వేయరు. ఇతరత్రా ఎన్నో కాస్మెటిక్ చికిత్సా పద్ధతులున్నాయి. వీటిపై అవగాహన ఎంతో అవసరం. అందుకే పార్థ చారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో కాస్మెటిక్ డెంటల్ స్పెషలిస్టులచే ఉచిత పరీక్షలు, సలహాలు, పరిష్కార మార్గాలు అందిస్తున్నాం. సద్వినియోగం చేసుకోండి.ఎక్కడంటే...

ISO: 90001 : 2000 Certified Dental Hospitals

పార్థ దంతవైద్యశాల & రీసెర్చి సెంటర్స్

తిరుపతి: శ్రీనివాసం కాంప్లెక్స్ ఎదురుగా, పెద్దకాపులేఅవుట్. ఫోన్: 0877-2250105, 2250555

హైదరాబాదు: [illegible] ఫోన్: 040-23222200, [illegible]

విశాఖపట్నం: నందన నిర్మల్ కాంప్లెక్స్, హుండై కార్ల షోరూం పైన, రామాటాకీస్ జంక్షన్. ఫోన్: 2500105


రాష్ట్ర ప్రభుత్వం APSPDCL, APNPDCL, APCPDCL చే గుర్తింపు పొందిన సంస్థలు

# కాసుల 'రేసు'లో...

పాలబుగ్గల పసిడి జాణ కారులో షికారుకెళ్లిందో లేదోగానీ, రేసుల్లో పాల్గొనే మీసగాళ్లు మాత్రం గాల్లో తేలుతున్నారు. గాల్లో విమానాలే వెళతాయని విన్నాంగానీ, ఇప్పుడు కార్లు కూడా వెళుతున్నాయి. గేరు మార్చామంటే చాలు కారుస్థానే శూన్యం కనిపిస్తుంది. టైర్లలో జారుడుతనం కనిపిస్తుంది. ఇంజనులో హార్స్‌పవర్‌తో పాటు టైగర్ పవరూ వుంటుంది. మాయా గేర్లు సోకితే మారిపోతాయి. బ్రేకుల్లో ఉక్కుతనము నిక్కబొడుకుని వున్నట్టుంటుంది. ఇవన్నీ కలిపితే ఇంటిపేరు వేగమన్నట్టు దూకుడుగా కనిపిస్తాయి ఈ శకటాలు. పిండికొద్దీ రొట్టె... కానీ ఇక్కడ కాసుల కొద్దీ కారు. కోట్లకు రెక్కలు కట్టుకు తిరిగితేనే ఈ కార్లు. వేలూ లక్షలూ ఈకల కిందే లెక్క. ఐదుకోట్ల నుంచి పదిహేను కోట్లు మినిమమ్. కారును కొనే శక్తి వున్నా స్పీడును తట్టుకునే దమ్ముండాలి. వివరాలు చూద్దామా...



వాల్క్స్‌వాగన్ సంస్థ నిర్మించిన ఈ కారు అత్యంత వేగంగా వెళుతుంది. ఎంతా అంటే గంటకు **407** కిలోమీటర్లు. డబ్ల్యు**16**అనే ఇంజన్‌ను కలిగి వుంటుంది. దీని ధర భారతీయ కరెన్సీలో అయితే సుమారు **15.17** కోట్లు.



ఎస్ ఎల్ ఆర్ మెక్‌లారెన్ సంస్థ రూపొందించిన కారు ఇది. విమానం ఆకారంలో వుండే రేస్ కారు ఇది. గంటకు **343** కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. మన కరెన్సీలో అయితే దీని ధర సుమారు **5.64** కోట్ల రూపాయలు.




కర్రెరా జిటి సూపర్ కారు ఇది. ఈ కారును అమెరికాలో చాలామంది వాడుతున్నారు. **605** హెచ్‌పితోనూ, **8000** ఆర్‌పిఎంతోనూ వుంటుంది. గంటకు **330** కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగలదు. దీనిధర **5.47** కోట్ల రూపాయలు.

'నేన్నమ్మనండి....అనుమానం ముందు పుట్టి ఆడది తర్వాత పుట్టిందంటారు. నాకనుమానం వచ్చిన తర్వాత ఇక నేను మీతో కాపురం చెయ్యలేను. ఐ వాంట్ టు బి అవే ఫ్రమ్ యూ' అసూయ నిండిన హృదయంతో ఆడపులిగా అరిచింది ఆమె.

'రోహిణి! నువ్వు ఆడదానివే కాదనను. కానీ మైండిట్ యూ ఆర్ ఏన్ ఎడ్యుకేటెడ్ వుమెన్. అండ్ ఆల్సో ఏ మదర్. సొసైటీలో గౌరవప్రదమైన లెక్చరర్ జాబ్ చేస్తున్నావు. అండర్‌స్టాండ్ ది సిట్యుయేషన్. మోడ్రన్ కంప్యూటర్స్ మానవ జీవన మనుగడకు ఉపయోగపడేలా తీర్చిదిద్దాలే కాని ఇలా సంసార విద్రోహక చర్యలకై పాల్పడడం విచారకరం. ఈ మధ్య సినీ యాక్టర్స్ బాత్‌రూం సీన్స్ వెబ్ కెమెరాలో చిత్రీకరించి డౌన్ లోడ్ చేయడం, ఎమ్‌సెట్ ఎగ్జామ్స్ సెల్‌ఫోన్లో కాపీ కొట్టడం, ప్రముఖుల టెలిఫోన్ సంభాషణలు టేపు చేసి బ్లాక్‌మెయిల్ చేయడం వంటి చర్యలు సర్వసాధారణమై పోయాయి. ఒక పక్క విదేశీయులు మన విజ్ఞానాన్ని కొనుగోలు చేసుకుంటుంటే మరో పక్క ఆత్మవంచనకు పాల్పడే చర్యలు చేయడం మన విజ్ఞానాన్ని మననం కించపరుచుకున్నట్లే. కోటీశ్వర్లు, రాజకీయ నాయకులు అయితే తిమ్మిని బమ్మి చేయగలరు కాని, మనలాంటి మధ్యతరగతి కుటుంబాలు ఈ చిచ్చుకి లంకాదహనంలా కాలిపోతాయి. అనవసరమైన టెన్షన్స్‌తో సుఖసంసారాన్ని దూరం చేసుకోకు. బాగా ఆలోచించుకొని ఒక నిర్ణయానికిరా' చెప్పవలసిందంతా చెప్పి అంతకంటే! నీకు నేను చెప్పవలసింది చెప్పి ఇంతకంటే నీకు నేను చెప్పవలసింది ఏమీ లేదన్నట్లుగా శేఖర్ బెడ్‌రూం నుండి విసురుగా వెళ్లిపోయి హాల్లో వున్న సోఫాలో వాలిపోయాడు.

***

స్టేషన్లో దిగిన రోహిణి ఆటో ఎక్కి నేరుగా 'నోమా ఫంక్షన్ హాలు' చేరుకుంది. ఎంట్రెన్స్‌లో అందమైన వెల్‌కమ్ బోర్డు ప్రత్యక్షమైంది.'శేఖర్ వెడ్స్ శశి' రోహిణి కళ్లు నిప్పులుగా మారాయి. 'శేఖర్ వెడ్స్ శని'క్రోధంగా పళ్లు కొరుక్కుంది. ఒక్క ఉదుటన కళ్యాణ మండపం చేరుకుంది. అక్కడ మంగళ వాయిద్యాలు, వేద మంత్రాల మధ్య పెళ్లికొడుకు లేచి తాళి కట్టడానికి నిల్చున్నాడు. 'ఈ పెళ్లి జరగడానికి వీల్లేదు! ఆపండి!!' కళ్యాణమండపం అదిరిపోయేలా అరచి కిందపడిపోయింది రోహిణి.

'కూలీ...కూలీ... ఆ..చాయ్..చాయ్..' అన్న కేకలు చెవులో మారుమ్రోగడంతో కళ్లు నులుపుకుంటూ కల్లో నుండి మేల్కొంది రోహిణి. ట్రైన్ స్టేషన్లో ఆగి వుంది. అందరూ దిగిపోతున్నారు. తను సూట్‌కేస్ తీసుకొని అన్యమనస్కంగా కిందకి దిగింది. ప్లాట్‌ఫామ్ మీద పోలీసుల హడావుడి, ఏం జరుగుతుందో అర్థం కావడం లేదు. రోహిణికి ఎదురుగా పోలీసు బందోబస్తు మధ్య నడివయస్కుడ్ని నడిపిస్తున్నారు. ప్రయాణీకుల్లో కోలాహలం. 'పైరసీ సిడీలు, దొంగతనంగా అమ్మాయిల బాత్‌రూం సీన్స్ రికార్డు చేసి రవాణా చేసే ముఠా నాయకుల బాస్ అంట వాడు. ఇలాంటి వాళ్లు ఎయిడ్స్, క్యాన్సర్ రోగాల కంటే చాలా ప్రమాదకరమైన వ్యక్తులు.' ఎవరో వెనక నుంచి అనడం రోహిణికి స్పష్టంగా వినిపించింది. ఆమె కళ్లకి కన్నీటి తెర అడ్డురావడంతో ప్లాట్‌ఫామ్ అస్పష్టంగా కనిపించసాగింది. స్రవంతి ఎదురుపడి పలకరించడంతో కళ్లు తుడుచుకొని చూసింది.

'నువ్వొస్తావని నాకు తెలుసు. నీ కోసమే ఎదురుచూస్తున్నాను. అదిగో వాడే శేఖర్ని మోసం చేసిన ఘనుడు. గత వారం రోజులుగా సిటీలో పోలీసులు నిఘా వేసి పట్టుకున్నారు. ఇప్పటికైనా నమ్ముతావా' రోహిణి చేతిలో సూట్‌కేస్ అందుకుని ప్లాట్‌ఫామ్ నుండి బయటకు నడిచింది. ఫాలో అయింది రోహిణి.

కారు డోర్ తీసి 'గెటిన్' అంది స్రవంతి.

కారు వెనుక సీట్లో శేఖర్! నివ్వెరపోయింది ఆమె. చెరగని చిరునవ్వుతో ఆహ్వానించాడు శేఖర్. స్రవంతి కారు డ్రైవ్ చేస్తోంది.

'మరి...మీ పెళ్లి' బీడువారిన పెదాలతో వణుకుతూ అడిగింది రోహిణి శేఖర్ని ఉద్దేశించి.

'మైడియర్ రోహిణి! ఇదంతా నీ కోసం ఆడిన మెలోడ్రామా. జరిగిందంతా సరమెరుగని శ్రీవారి కథ అని సరిపెట్టుకో. ఆమె కేవలం నీలి మేఘాల సౌందర్యరాశి మాత్రమే. నీవేమో నా హృదయ ఆకాశాన నిత్యం మెరిసే రోహిణీ నక్షత్రానివి. నిన్ను నేనెలా దూరం చేసుకోగలను. వెన్నెలకే మనసుంటే మన దాంపత్యాన్ని చూసి కన్ను కుట్టేది' అంటూ కుడికన్ను చమత్కారంగా కొట్టి ఆమెను పొదివిపట్టుకున్నాడు వాత్సాయనునికి వారసుడైన శేఖర్. ఆమె ఆనంద పరవశంతో అతని చేతిని చుంబించింది.